క్లుప్తంగా

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



మట్టి వినాయక ప్రతిమతో మహిళలు

సారవకోట: మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల ఆవరణలో బుధవారం పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ ఆధ్వర్యంలో 300 మందికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని కోరారు. ప్రతి ఏటా విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుని విగ్రహానికి తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు

సారవకోట: మండలంలోని సత్రాం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8 రోజుల నుంచి జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కృష్ణ భగవానుని విగ్రహానికి సత్రాం, గొల్లపేట, కొంచాడపేట గ్రామాలలో తిరువీధి నిర్వహించారు. స్వామి వారిని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత



రూ.10 వేలు అందజేస్తున్న సర్పంచ్ నర్సింహమూర్తి

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం పంచాయతీ కుమ్మరిపేటలో ఆనారోగ్యంతో గండు రాము ఇటీవల మృతి చెందారు. ఈయన భార్య లలితకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి బుధవారం అందించారు. మిగిలిన రూ.90 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పోలాకి రమణయ్య, మోహన్‌నాయుడు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఈఓపీఆర్డీగా కృష్ణారావు



పాతపట్నం: పాతపట్నం మండలం ఈఓపీఆర్డీగా టి.కృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాజాం మండలం కంచరాం గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఈఓపీఆర్డీగా పనిచేసిన ప్రసాద్‌పండా ఉద్యోగోన్నతిపై ఎంపీడీఓగా పశ్చిమగోదావరి జిల్లా ఆకంట మండలం వెళ్లారు. కృష్ణారావుకు పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.


చురుగ్గా ఈ-క్రాప్ నమోదు



కొమ్మువలసలో ఈ-క్రాప్ నమోదు చేస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ చురుగ్గా జరుగుతోంది. ఈ-క్రాప్ నమోదు గడువు సమీపిస్తుండటంతో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు రైతులతో కలిసి పంట పొలాలకు వెళుతున్నారు. మండలంలోని 47 రెవెన్యూ గ్రామాల పరిధిలో 12,850 ఎకరాల్లో వరితోపాటు ఇతర పంటలు సాగవుతున్నాయి. ప్రతీ పంటను ఈ-క్రాప్ నమోదు చేయటం వల్ల పంటల నష్టం జరిగినప్పుడు పరిహారం పొందేందుకు, పంట దిగుబడులను విక్రయించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకుడు బాలచంద్రుడు తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత



విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

పొందూరు: మండలంలోని తోలాపి సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 200 మంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు బుధవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. తోలాపి, ఖాజీపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభిస్తున్న 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, అట్టలు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి శ్రీకాకుళం జోన్ కన్వీనర్ పప్పల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పొందూరు: పింఛన్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: మండలంలోని 27 సచివాలయాలకు సంబంధించిన 213 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లను స్పీకర్ తమ్మినేని సీతారాం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని మహారాజా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు బుధవారం పింఛన్లను అందించారు. అనంతరం స్పీకర్ పొందూరులో పర్యటించారు. రోడ్లను పరిశీలించారు. అన్ని రోడ్లను, కాలువలను త్వరలోనే పూర్తిచేస్తానని చెప్పారు. నిర్మాణం పూర్తయిన గాంధీ నగరం-1 రోడ్డును ప్రారంభించారు. కనకల వీధిలో రోడ్డు, కాలువ నిర్మాణానికి రూ.57 లక్షలతో శంకుస్థాపన చేశారు. తొలుత అంబేడ్కర్ జంక్షన్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, నాయకులు వండాన వెంకటరావు, కాకర్ల రాజారావు, జేవీఆర్, అనకాపల్లి గోవిందరావు, వండాన సూరపునాయుడు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: కంబకాయ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ

బూర్జ: మండలంలో నూతనంగా మంజూరైన 294 పింఛన్లను కొల్లివలస గ్రామంలో బుధవారం స్పీకర్ తమ్మినేని సీతారాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తి నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, స్థానిక సర్పంచ్ జీడి వేణు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం జగన్

నరసన్నపేట: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఏకైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం మండలానికి కొత్తగా మంజూరైన 530 పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు పంపిణీ అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు, లోకేశ్ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. నా వల్ల, ముఖ్యమంత్రి జగన్ వల్ల మేలు జరిగిందని భావిస్తే రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ సీఎం జగన్ లాంటి నాయకుడిని వదులుకుంటే ప్రజలకే నష్టమని అభిప్రాయపడ్డారు. ఎవరు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేస్తున్నారో.. ఎవరు ప్రజలను మోసం చేశారో గమనించాలన్నారు. సీఎం జగన్ అమలు చేసిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, ఎంపీడీఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



కరజాడలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, శాశ్వత భవన నిర్మాణాలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందజేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గోకర్ణపురం, కరజాడ, జోడూరు గ్రామాలలో సచివాలయ, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. దేశంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. గత ప్రభుత్వంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజల వద్దకే పాలన తీసుకు వచ్చిందన్నారు. గతంలో లాగా రైతన్నల అవసరాలకు కిలో మీటర్ల మేర ప్రయాణం చేసి మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. నేడు గ్రామాల్లోనే ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి అందులో వీపీఏలు అందుబాటులో ఉన్నారన్నారు. ఆర్బీకేలలో వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరజాడలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాలను పరిశీలించారు. అలాగే నూతన పింఛన్లను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, మండల కన్వీనర్ యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్‌లు పున్నయ్య, పెద్దింటి భాగ్యం, బెజ్జిపల్లి సరోజిని, ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, కొల్లాన ఇందిరా దేవి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు, బెజ్జిపల్లి కూర్మారావు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఏఓ ధానకర్ణుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గోకర్ణపురంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నరసన్నపేట: మాట్లాడుతున్న సూపరవైజర్ రమణమ్మ

నరసన్నపేట: గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపరవైజర్ అల్లు రమణమ్మ అన్నారు. మండలంలోని మడపాం పంచాయతీ కొత్తపేట, తెలగవలస పంచాయతీ కానుకుర్తువానిపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమణమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాలు అధికంగా వినియోగించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్లును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తూరు మండలంలో..

కొత్తూరు: గర్భిణులు, బాలింతలు పోషక విలువ లున్న ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ విమలకుమారి అన్నారు. మండలంలోని మెట్టూరు బిట్-3, అకులతంపర అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రైస్, డాల్, ఆయిల్‌తోపాటు వైఎస్సార్ కిట్లలో ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతల్లో రక్త శాతం పెరుగుతుందన్నారు. సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు సూపర్ వైజర్ శాంతి కుమారి, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

29న మహాజన సభ

పోలాకి: ఈ నెల 29వ తేదీన పోలాకి వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం (పీఏసీఎస్) మహాజన సభ నిర్వహిస్తున్నట్లు సీఈఓ బంటుపల్లి రాంబాబు బుధవారం తెలిపారు. సంఘం ద్వారా నిర్వహిస్తున్న లావాదేవీలు, రుణాల మంజూరు తదితర అంశాలపై ప్రకటన ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు తదితరులు హాజరవుతారన్నారు. రైతులందరూ పాల్గొనాలని కోరారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఎల్.ఎన్.పేట: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి పైడి లతశ్రీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎరువుల దుకాణాలపైన, ఎరువులు అమ్మకంపైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవురుల కొరత సృష్టిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు పింఛన్ల పంపిణీ

జలుమూరు: మండలానికి నూతనంగా మంజూరైన 225 పింఛన్లను గురువారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొత్తూరులో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వానికి విశేష స్పందన

సారవకోట: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని గుమ్మపాడు సచివాలయ పరిధిలోని కొత్తూరు, కోదడ్డపనస, వండానవలస గ్రామాలలో కోదడ్డపనస సర్పంచ్ బాడాన కృష్ణారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నామన్నారు. దీని కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున మంజూరు చేశారని, ఆ నిధులతో సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్ కొండాల బాబూరావు, శంకరబాబు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, రావాడ శ్రీనివాసరావు, యాళ్ల శ్యామసుందరరావు, మెండ రామకృష్ణ, మెండ సూర్యనారాయణ, అప్పన్న, కాళ్ల సింహాచలం, తంగి రమణ, మెండ వైకుంఠరావు, పొన్నాన మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్రాంలో..

మండలంలోని కేశవలస సచివాలయ పరిధిలోని సత్రాం పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఆర్.రాంబాబు బుధవారం తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

అభ్యంతరాలు స్వీకరిస్తాం

ఎల్.ఎన్.పేట: ఓటర్ల జాబితాల్లో గుర్తించిన అభ్యంతరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేయాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. తన కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మరణించిన, వలస వెళ్లిన, వివాహం జరిగి అత్తవారి ఇంటికి వెళ్లిన ఓట్లు ఆయా కుటుంబ సభ్యుల అనుమతితో తొలగించారని వివరించారు. అర్హత ఉన్న వారి వద్ద నుంచి ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తులు తీసుకున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, కొన్ని కేంద్రాల పేర్లు మార్పులు చేయటం జరిగిందన్నారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని సూచించారు. డీటీ రసీద్ ఆహ్మద్, ఆర్ఐ గవరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పలరాజు

చట్టం ముందు అందరూ సమానమే

బూర్జ/పొందూరు: చట్టం ప్రకారమే మాజీ సీఎం చంద్రబాబుని జైల్‌లో పెట్టడం జరిగిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ, పొందూరు మండలాల్లో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజాధనం దుర్వినియోగం చేయడం నేరమన్నారు. ఎంతటి వారైనా నేరం చేస్తే శిక్ష తప్పదన్నారు. 70 షెల్ కంపెనీల్లో డబ్బులు వేసి ఆ నగదును చంద్రబాబు ఇంటికి తెప్పించుకున్నారన్నారు. రూ.375 కోట్లు దోపిడీ చేశారన్నారు. తప్పు చేయకపోతే కోర్టులో నేరాన్ని రుజువు చేసుకోవాలన్నారు. చంద్రబాబు ప్రణాళికబద్ధమైన ఆర్థిక నేరగాడని అన్నారు.

తప్పుచేస్తే ఎవరికైనా శిక్ష తప్పదు..

మెళియాపుట్టి: తప్పుచేస్తే ఎవరికైనా శిక్ష తప్పదని, చట్టం ముందు అందరూ సమానమేనని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె బుధవారం గోకర్ణపురం గ్రామంలో పలు ప్రభుత్వ భవనాలు ప్రారంభించి మాట్లాడారు. చంద్రబాబును ప్రజాసొమ్ము దుర్వినియోగానికి పాల్పడటంతోనే అరెస్ట్ అయ్యారన్నారు. రాష్ట్రంలో యువతీ, యువకులకు ఉపాధి కల్పిస్తామన్న పేరిట స్కామ్ చేసిన చంద్రబాబును ప్రజలు క్షమించరన్నారు. ఎప్పుడూ న్యాయమే గెలుస్తుందని, కొంత మందికి కాలమే సమాధానం చెబుతుందన్నారు.

టీడీపీ నాయకులు దీక్షలు చేయడం విడ్డూరం..

కొత్తూరు: రాష్ట్రంలో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న మాజీ సీఎం చంద్రబాబు పథకం ప్రకారమే సిల్క్ డెవలప్‌మెంట్ స్కామ్ చేశారని కొత్తూరు మండలం కలిగాం ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీ నారాయణ, మహర్తాపురం సర్పంచ్ నాస బాలకృష్ణ అన్నారు. కొత్తూరులో బుధవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబుకు ఏసీబీ కోర్టు జైల్‌లో పెడితే టీడీపీ నేతలు కోర్టు తీర్పుకు నిరసనగా దీక్షలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఎద్దు హరిదాసు, గండివలస ఆనందరావు, పంకజదాస్, బి.రామకృష్ణ, పాపారావు, రాజులునాయుడు, పి.నాయుడు, పి.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



డ్యాన్సులు వేస్తున్న విద్యార్థులు

మెళియాపుట్టి: విద్యార్థి దశలోనే ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక దుక్కరాజన్న రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వైకుంఠరావు అన్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో మెలగాలని, జూనియర్లతో సీనియర్ విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలన్నారు. ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. కళాశాల స్థల దాత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభకనబరచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు డ్యాన్సులతో అలరించారు.

227 మందికి పింఛన్ల పంపిణీ

పోలాకి: రాష్ట్రంలో పేదరికమే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రెండో విడత 227 మందికి ఫింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో జన్మభూమి కమిటీలు చెప్పినవారికి, పసుపుజెండా కట్టినవారికే సంక్షేమ పథకాలు అందేవన్నారు. పైస్థాయిలో అనేక కుంభకోణాలు, స్కామ్‌లు చేసి చంద్రబాబు నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వరకు దోపిడీకి పాల్పడేవారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, ఎంపీడీఓ ఉషశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, పార్టీ నాయకులు లండ యర్రయ్య, బెండి శ్రీనివాసరావు, రెంటికోట త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య

విద్యార్థులకు క్విజ్ పోటీలు

కొత్తూరు: మండలంలోని కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ భాష ఆవశ్యకతపై హెచ్ఎం గొర్లె తిరమలరావు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 తేదీన జాతీయ హిందీ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు బత్తుల వినీల, బోనెల కిరణ్ వంద ప్రశ్నలతో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దీప్తికశ్రీ, రుషితరణ్ టీమ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు, నిర్మలాదేవి, వెంకటభాస్కరరావు పాల్గొన్నారు.



క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మండల స్థాయిలో పలు క్రీడలలో ఎంపిక పోటీలను నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో భాగంగా సారవకోట, అలుదు, చిన్నకిట్టాలపాడు, బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, సవరబొంతు ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, బద్రి ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులు 130 మంది హాజరయ్యారు. వీరికి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలలో నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రామరాజు తెలిపారు. ఒక్కొక్క ఆట నుంచి 12 మంది చొప్పున ఎంపిక చేస్తామని, వీరిలో 14 , 15 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు రెండు గ్రూపులుగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వనజాక్షి, శంకర నారాయణ, రమణమూర్తితదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

హిరమండలం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాని ఎస్ఐ జి.నారాయణ స్వామి తెలిపారు. బుదవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు (విగ్రహాలు పెట్టేవారు) తప్పనిసరిగా పోలీసుల అనుమతితోపాటు విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేస్తే పంచాయతీలు, ప్రైవేటు స్థలమైతే ఆయా యజమానుల అనుమతి ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

కొత్తూరు: మండలంలోని ఓంద్రుజోల పంచాయతీ పరిధి శివాలయం, ఎస్సీ వీధుల వద్ద పాడైన బోర్లును బాగు చేసినట్లు సర్పంచ్ గందవరపు ఈశ్వరి, వైఎస్సార్‌సీపీ నేత గందవరపు నాగేంద్ర బుధవారం తెలిపారు. బోర్లు పాడవ్వడంతో ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే బోర్లును బాగు చేసి తాగు నీటిని అందించామని సర్పంచ్ తెలిపారు.



బోరును బాగుచేస్తున్న దృశ్యం